
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




తెలంగాణ దిక్సూచి

మంగళవారం | 17 | నవంబర్ | 2026 | పేజీలు: 08



# పేదింటికి పింఛన్ భరోసా

**అర్హులందరికి చేయూత**

**సంక్షేమానికి పెద్దపీట పేదలకు చేయూత**

**కార్మిక ఉపాధి,గనుల భూగర్భ,**
**మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి**

**3775 మందికి రూ.88,14,400 లక్షల పింఛన్ల పంపిణీ**



మెదక్/ నర్సాపూర్,అక్షిత న్యూస్ : నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ గార్డెన్ లో చేయుత పెన్షన్ లబ్ధిదారులకు పింఛన్ పత్రాలు పంపిణీ చేసిన మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పాల్గొన్న నర్సాపూర్ స్థానిక ఎమ్మెల్యే, సునీత లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్ నగేష్ ల తో కలిసి లబ్ధిదారులకు పెన్షన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని చిలిపిచేడ్ మండలంలో364 మందికి రూ.87,18,24, కౌడిపల్లి మండలంలో 598 మందికి రూ.13,91,568 చొప్పున, కుల్చారం మండలం 548 13,027,68 మంది మాసాయిపేట మండలం 263 మంది లబ్ధిదారులకు రూ.600208 ..మిగతా 2లో



# ప్రాణం నిలిపే పవిత్ర వృత్తి

**సేవే లక్ష్యం వైద్యమే మార్గం**

**మెరుగైన వైద్యంతోనే ప్రజలకు భరోసా**

**ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

సూర్యాపేట, అక్షిత బ్యూరో : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి నప్పుడే సమాజం లో వైద్య వృత్తి నిలబడు తుందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ..మిగతా 2లో

# సంక్షేమానికి సరికొత్త చేయూత

**పేదల ఆత్మగౌరవానికి ఆర్థిక అండ**

**సంగారెడ్డి జిల్లాలో 18,591 మందికి..**
**నియోజకవర్గంలో 3,917 మందికి**
**కొత్త పింఛన్లు**

**19 నుంచి లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ**

**మంత్రి దామోదర రాజనర్సింహ**





సంగారెడ్డి, అక్షిత బ్యూరో: అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక, ఆర్థిక భద్రత కల్పిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడమే ప్రజా ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ..మిగతా 2లో

# పేదల పాలిట చేయూత కల్పవల్లి

**పేదల ఆత్మగౌరవానికి చేయూత**

**మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**



నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి : అర్హులైన పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఇతర నిరుపేద వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించి, వారు ఆత్మగౌరవంతో జీవించేలా సంక్షేమ పథకాలను అమలు చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో కొత్తగా 3,696 మందికి చేయూత పింఛన్లు మంజూరు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. సోమవారం కొల్లాపూర్ పట్టణంలో రాజా గారి బంగ్లా సమీపంలో నిర్వహించిన కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ ..మిగతా 2లో

# ప్రాణం నిలిపే పవిత్ర వృత్తి

**మొదటి పేజీ తరువాయి...**

హాస్పటల్ నిర్వాహకులు ఖమ్మంపాటి కృష్ణ గౌడ్, కొండపల్లి కార్తీక్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సిద్ధి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం అనేది సేవాభావంతో కూడుకున్నదని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు రావడం అభినందనీయం అన్నారు. నూతనంగా ప్రారంభించిన ఆసుపత్రి ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించి వైద్య వృత్తిలో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఆసుపత్రి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డైరీ డెవలప్మెంట్ వైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, తెలంగాణ పర్యటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మీ,



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వర రావు,మున్సిపల్ వైస్ చైర్మన్ యండి షఫీ ఉల్లా,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కౌన్సిలర్ వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, స్థానిక కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్,వివిధ పార్టీలకు చెందిన నాయకులు,పలువురు వైద్యులు,హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదింటికి పింఛన్ భరోసా

**మొదటి పేజీ తరువాయి...**

నర్సాపూర్ 555 రూ 1276880,, నర్సాపూర్ మున్సిపాలిటీ -244 లబ్ధిదారులకు రూ.597904, శివంపేట మండలం 720 మంది లబ్ధిదారులకు రూ.1667520 , వెల్దుర్తి మండలం 483 మంది లబ్ధిదారులకు రూ.1105728 విలువైన పింఛన్లు మంజూరయ్యాయన్నారు.వీరిలో కల్లుగీత కార్మికులు 128 మంది, దివ్యాంగులు 602 మంది, వితంతువులు 2635 మంది, ఒంటరి మహిళలు 366 మంది ఉన్నారన్నారు.ప్రభుత్వం అందిస్తున్న చేయూత పింఛన్లు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం బెస్మెట్ లెవల్ నిర్మాణం ఐతే ఇందిరమ్మ డబ్బులు విడతలు వారిగా లబ్ధిదారుకు బిల్లులు చెల్లించడం జరుగుతుందన్నారు.. కాని, నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుటకు ముందుగా బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. వివిధ కార్పొరేషన్ల ద్వారా కార్లు, ట్రాక్టర్లు పొందిన వారికి కూడా పెన్నన్లు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి,డిఆర్ డి వో శ్రీనివాస్ రావు, ఆర్డీవో రామకృష్ణ, జిల్లా గ్రంధాలయ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ రాజు యాదవ్, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు .

## సంక్షేమానికి సరికొత్త చేయూత

**మొదటి పేజీ తరువాయి...**

మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. విద్య, వైద్యం, సంక్షేమ రంగాలకు ప్రాధాన్యమిస్తూ పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. సంగారెడ్డి ఎక్స్‌రోడ్డు సమీపంలోని పీఎస్ఆర్ గార్డెన్స్‌లో సోమవారం సంగారెడ్డి నియోజకవర్గ నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ప్రజా ప్రతినిధులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంగారెడ్డి, సదాశివపేట పురపాలక సంఘాలతో పాటు కంది, కొండాపూర్, సదాశివపేట, సంగారెడ్డి మండలాలకు చెందిన లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 4.50 లక్షల చేయూత పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఇందులో సంగారెడ్డి జిల్లాలో 18,591 మందికి, సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలో 3,917 మందికి పింఛన్లు మంజూరైనట్లు వివరించారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, కల్లుగీత, చేనేత కార్మికులకు ఈ పింఛన్లు కొండంత అండగా నిలుస్తాయని చెప్పారు. కొత్తగా పింఛన్లు పొందిన వారి బ్యాంకు ఖాతాల్లో ఈ నెల 19వ తేదీ నుంచి నగదు జమ చేయనున్నట్లు వెల్లడించారు. విద్య ద్వారానే సమాజంలో చైతన్యం, బాధ్యతాయుతమైన పౌరసత్వం పెంపొందుతాయని మంత్రి అన్నారు. సంగారెడ్డి వైద్య కళాశాలకు 18 వైద్యోన్నత విద్యా స్థానాలు మంజూరయ్యాయని, సంగారెడ్డి, అందోల్ ప్రాంతాల్లో నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ప్రజలకు అవసరమైన వైద్య సేవల్లో 90 శాతం వరకు స్థానికంగానే అందుబాటులోకి తీసుకురావాలన్నది ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళలు విద్యావంతులై అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే సమాజం పురోగమిస్తుందని పేర్కొన్నారు. బాలికలకు ఉన్నత విద్యతో పాటు నైపుణ్యాధారిత విద్యను అందించి, పోటీ ప్రపంచంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. మహిళల స్వావలంబన, సాధికారతకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అదేవిధంగా అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలోని ప్రతి శాసనసభ నియోజకవర్గానికి సుమారు ఐదు వేల ఇళ్లను కేటాయించినట్లు వెల్లడించారు. అద్దె ఇళ్లలో జీవనం సాగిస్తున్న పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, టీజీఐఐసీ మాజీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, సంగారెడ్డి, సదాశివపేట పురపాలక సంఘాల చైర్‌పర్సన్లు కూన వనిత, అంజమ్మ, అదనపు కలెక్టర్ పాండు, ఆర్డీవో రాజేందర్, డీఆర్‌డీఏ ఏపీడీ సూర్యారావు, సంగారెడ్డి పురపాలక సంఘం కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సదాశివపేట పురపాలక సంఘం కమిషనర్, వివిధ మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పేదల పాలిట చేయూత కల్పవల్లి

**మొదటి పేజీ తరువాయి...**

హేమంత కేశవ్ పాటీల్‌తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న చేయూత పింఛన్లు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా వృద్ధాప్యం, దివ్యాంగత్వం తదితర కారణాలతో జీవనోపాధికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి108 పింఛన్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.

పింఛన్ల ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందడంతో పాటు నిత్యావసర ఖర్చులకు కొంతమేర భరోసా లభిస్తుందని చెప్పారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో కొత్తగా 3,696 మందికి పింఛన్లు మంజూరు కావడం ద్వారా మరింత మంది నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందనున్నాయని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడం, నిరుపేద కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వడ్డీలేని రుణాలు అందిస్తోందని పేర్కొన్నారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం అవసరమైన ప్రోత్సాహం అందిస్తోందన్నారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు మరింత ఊతమిచ్చేలా ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో మహిళా సంఘాల భవనాల నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళా సంఘాల భవనాలు అందుబాటులోకి రావడం వల్ల సభ్యులు సమావేశాలు నిర్వహించుకోవడంతో పాటు తమ సంఘాల కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించుకునేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించినప్పుడే కుటుంబాలు, గ్రామాలు అభివృద్ధి చెందుతాయని మంత్రి పేర్కొన్నారు.

ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ, అభివృద్ధి అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యక్తిగత అభివృద్ధితో పాటు గ్రామాల అభివృద్ధిలోనూ ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రభుత్వ సహకారాన్ని అందిపుచ్చుకుని ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తోందని, రేషన్ దుకాణాల్లోనే నాణ్యమైన సన్నబియ్యం అందుబాటులోకి రావడంతో పేద కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గడంతో పాటు ఎంతో మేలు జరుగుతోందని పేర్కొన్నారు.

పింఛన్ల మంజూరులో ఎలాంటి రాజకీయ వివక్షకు తావులేదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్ అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. సాంకేతిక కారణాలతో ప్రస్తుతం పింఛన్ మంజూరు కానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తదుపరి విడతల్లో అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. లబ్ధిదారులు ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. మండల సమగ్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అభివృద్ధి నిధులు అందజేస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ నిధులతో ఆయా మండలాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

కొల్లాపూర్ నియోజక వర్గంలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి వెల్లడించారు. ఈ ప్రాంతంలో ఉన్న సహజ ప్రకృతి అందాలు, పర్యాటక ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలను అభివృద్ధి చేయడం ద్వారా పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం, సందర్శకులకు మెరుగైన వసతులు అందించడం ద్వారా పర్యాటక రంగాన్ని మరింత విస్తరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

పర్యాటక రంగం అభివృద్ధి చెందితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు చిన్న వ్యాపారులు, స్థానిక ప్రజలకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. కొల్లాపూర్ ప్రాంతానికి ఉన్న పర్యాటక సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని, ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన పేదలకు చేయూత పింఛన్లు మంజూరు చేయడం ద్వారా సామాజిక భద్రత కల్పిస్తోందన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి మంజూరు పత్రాలు అందజేస్తున్నామని తెలిపారు. పింఛన్ల పంపిణీ ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా క్షేత్రస్థాయిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు.

కాగా, నియోజకవర్గ పరిధిలో కొత్తగా మంజూరైన పింఛన్లలో కొల్లాపూర్ మండలానికి 355, కొల్లాపూర్ మున్సిపాలిటీకి 318, పెద్దకొత్తపల్లి మండలానికి 838, కోడేరు మండలానికి 481, పెంట్లవెల్లి మండలానికి 302, ఏదుల మండలంలోని ఆరు గ్రామ పంచాయతీలకు 108 పింఛన్ల మంజూరు పత్రాలను ఈ కార్యక్రమంలో అందజేశారు.

ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి జ్యోతి, పీడీ డీఆర్‌డీఏ చిన్న ఓబులేసు, కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, పీడీ హౌసింగ్ గోపాల్ నాయక్, వైస్ చైర్మన్ రహీం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పసుపుల నరసింహ, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**పిల్లల కోసం ప్రత్యేక ప్రజావాణి ఏర్పాటు**



**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** భూపాలపల్లి జిల్లాలో పిల్లల సమస్యలను గుర్తించి, వాటిని సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో పిల్లల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా పిల్లల ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పిల్లలు తమ సమస్యలు, ఇబ్బందులు , ఇతర అంశాలపై కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించారు..ఈ సందర్భంగా పిల్లల నుంచి స్వీకరించిన వినతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్, సంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పిల్లల హక్కుల పరిరక్షణకు, వారి సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పిల్లలు తమ సమస్యలను స్వేచ్ఛగా అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు పిల్లల ప్రజావాణి కార్యక్రమం ఒక మంచి వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు. పిల్లల సంక్షేమం, భద్రత, విద్య మరియు అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు..




ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్ఓ వసంతకుమారి, డిడబ్ల్యుఓ మల్లీశ్వరి , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా చింతాబాబు మాదిగ జన్మదిన వేడుకలు

**అనాథ ఆశ్రమంలో**

**అన్నదానం, పండ్ల పంపిణీ**



**కోదాడ, అక్షిత ప్రతినిధి:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డు, దళితరత్న అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని, కోదాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బచ్చలకూరి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కోదాడ పట్టణంలోని అశోక్ నగర్ పరిధిలో ఉన్న శనగల రాధాకృష్ణ అనాథ ఆశ్రమంలోని చిన్నారులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, గర్భిణీ స్త్రీలకు బ్రెడ్, పండ్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా బచ్చలకూరి నాగరాజు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భావజాలాన్ని అణువణువునా నింపుకొని, ఉద్యమమే ఊపిరిగా గత 33 సంవత్సరాలుగా చింతాబాబు మాదిగ తన జీవితాన్ని దళిత జాతి ఎదుగుదలకు అంకితం చేశారని కొనియాడారు. ఎంతోమంది ప్రముఖుల ప్రశంసలు పొందిన ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చింతా వినయ్, ఎమ్మార్పీఎస్ నాయకులు కలకొండ ఆదినారాయణ, కందుకూరి నాగేశ్వరరావు,నరకట్ల ప్రసాద్, బాణాల అబ్రహం, పాలడుగు సంజయ్, అమరబోయిన మధు, సోమపంగు మీరా, నెమ్మది వినోద్, మీసాల లక్ష్మణ్, పిడమర్తి బాబురావు, ఏర్పుల చిన్ని, చింతా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**16వ వార్డులో పారిశుద్ధ్య పనులు..**

**వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు**




**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని ఇంటి పరిసరాలను, కాలనీని పరిశుభ్రంగా ఉంచుకోవాలని 16వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మదాసు తెలిపారు.సోమవారం పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా 16వ వార్డులో వార్డ్ కౌన్సిలర్ ఆధ్వర్యంలో పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. వార్డులో పారిశుధ్య కార్మికులతో కలిసి వార్డులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ భక్తుల జయమ్మ దాసు మాట్లాడుతూ... కాలనీలో డ్రైనేజీ నిర్మాణంతో పాటు,కంప చెట్లను తొలగించి నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.వార్డు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. వార్డులో పారిశుద్ధ్య పనులు మరింత ప్రతిభావంతంగా కనిపించేలా,వార్డు అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 15లోపు సమస్యలు పరిష్కరించాలి

**లేకుంటే సమ్మెలోకి వెళ్తాం.. ఆశా వర్కర్ల హెచ్చరిక**

**కనీస వేతనాలు, పెన్షన్లు అమలు చేయాలి**

**సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా**



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో తమ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు తగిన వేతనాలు కల్పించడంతో పాటు పెన్షన్ సౌకర్యం అమలు చేయాలని కోరారు. అర్హులైన ఆశా వర్కర్లకు కూడా గృహ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. చాలా కాలంగా తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక సమస్యలను ప్రభుత్వం గుర్తించి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం స్పందించి డిసెంబర్ 15వ తేదీలోపు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు దిగుతామని ఈ సందర్భంగా ఆశా వర్కర్లు హెచ్చరించారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# సోషల్ మీడియా యాప్ పట్ల జాగ్రత్తగా ఉండాలి

**గేమ్ పాయింట్‌లో బాలల హక్కుల అవగాహన కార్యక్రమం**



**పరంగల్, అక్షిత బ్యూరో:** జిల్లాకు చెందిన సేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నవంబర్ 14- 20 తేది వరకు బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకొని ఆటోనగర్ సమీపంలో ఉన్న గేమ్ పాయింట్ లో బ్యాడ్మింటన్ శిక్షణ తీసుకుంటున్న పాఠశాల స్థాయి విద్యార్థుల కొరకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు సంస్థ ప్రదాన కార్యదర్శి అయిత ఉషాభాస్కర్ తెలిపారు.

కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులు బ్యాడ్మింటన్ కోచ్ బండి పూజ ఆవిష్కరించి విద్యార్థులకు అందించారు.

అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సంస్థ నిర్వాహకులు జూపాక రత్న ప్రణయ్, అయిత ఉషాభాస్కర్ మాట్లాడుతూ ప్రస్తుతం సోషల్ మీడియా లోని ఇన్స్టాగ్రామ్, ఫేస్ బుక్, స్నాప్ చాట్, ఆన్ లైన్ గేమ్స్, బెట్టింగ్ యాప్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు అనుమానాస్పద స్థితిలో ఉన్న వ్యక్తులకు దూరంగా ఉండాలని ఏదైనా సమస్య ఉంటే చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ డయల్ 112 కి ఫోన్ కాల్ చేయాలని సూచించారు..

కార్యక్రమంలో సంస్థ కోశాధికారి దూలం సందీప్ సభ్యులు కోమల్ దీక్షంద్ర, వాసం రాజేష్. శ్రీనివాస్ ,నాగరాజు, ప్రపుల్, భరత్. అభిషేక్ తదితరులు పాల్గొన్నారు..

## ఆకుపై జాతీయ పత్రికా దినోత్సవం.. అద్భుత కళారూపం

### రామన్నపేటకు చెందిన కల్లెం ధనూజరవి సృజనాత్మక ప్రతిభ




**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని రామన్నపేట మండల కేంద్రానికి చెందిన కల్లెం ధనూజరవి రాగి ఆకుపై మైక్రోఫోన్‌తో పాటు 'నేషనల్ ప్రెస్ డే' అక్షరాలను అద్భుతంగా చెక్కి తన సృజనాత్మక ప్రతిభను చాటుకున్నారు. పత్రికా రంగంపై అభిమానాన్ని వినూత్న కళారూపంలో ఆవిష్కరించిన ఈ కళాఖండం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**- అక్షిత జాతీయ దినపత్రిక రామన్నపేట**

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి పట్టణానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు (మేస్త్రి )గోపాల్ సాగర్ అనారోగ్యంతో నిన్న మరణించడం జరిగింది ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు అధైర్య పడొద్దు అండగా ఉంటామని ధైర్యం చెప్పడం జరిగింది ఈ సందర్భంగా కౌన్సిలర్ కోడెల లలిత గణేష్ యాదవ్ జేఏసీ చైర్మన్ సదానందం గౌడ్ సిపిఎం ఆంజనేయులు మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి నీ మంత్రి ఆకస్మిక తనిఖీ

### అధికారులు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి

### నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు మంత్రి పొన్నం ప్రభాకర్



**భీమదేవరపల్లి, అక్షిత ప్రతినిధి;** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమాన్ని బీసీ సంక్షేమం, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజావాణి జరుగుతున్న తీరును పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును రికార్డు చేయాలన్నారు. పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలన్నారు. ఫిర్యాదు కోసం వచ్చే వారి పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. ఇప్పటివరకు ఎన్ని ప్రజావాణి లు జరిగాయని ఎన్ని దరఖాస్తులు పరిష్కారం చేశారని అధికారులను అడిగితెలుసుకున్నారు. ఆయిల్ ఫాం సాగు విస్తరణ, ఇంకుడు గుంతల నిర్మాణం, ఆరుతడి పంటలు, విద్య,వైద్య రంగాలపై సమీక్షించారు. ప్రజావాణి పట్ల నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం సాయి నగర్ గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి ఉత్సవాలకు హాజరయ్యారు .ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణికి 78 దరఖాస్తులు

### బాలల ప్రజావాణిలో విద్యార్థినుల సమస్యలపై స్పందించిన జిల్లా కలెక్టర్

### విద్యార్థినులకు పండుగలు, సెలవు రోజుల్లో బస్సు సౌకర్యాలు కల్పించాలి

### తండ్రిని కోల్పోయిన ముగ్గురు బాలికలకు ఉన్నత విద్యకు అవకాశం కల్పించాలని వినతి

### బాలల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలి

### పిల్లల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా పిల్లల ప్రజావాణి నిర్వహణ

### ఆరు నెలల చిన్నారికి మెరుగైన వైద్యం అందించాలి

### జిల్లాకలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్






**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** బాలల హక్కుల వారోత్సవాన్ని పురస్కరించుకుని నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రజావాణి మందిరంలో సోమవారం ప్రత్యేకంగా నిర్వహించిన బాలల ప్రజావాణి కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారులు విద్య, వైద్యం, రవాణా తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్‌కు వివరించి వినతిపత్రాలు సమర్పించారు.

మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, మిషన్ వాత్సల్య, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ప్రతి సోమవారం నిర్వహించే సాధారణ ప్రజావాణితో పాటు ప్రత్యేకంగా బాలల ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల నుంచి వినతిపత్రాలను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా బల్మూరు, తిమ్మాజీపేట, బిజినపల్లి, తాడూరు మండలాలకు చెందిన కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల (కేజీబీవీ) విద్యార్థినులు తమ సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. పండుగలు, ఇతర సెలవు రోజుల్లో పాఠశాలల నుంచి స్వగ్రామాలకు వెళ్లేందుకు సరైన బస్సు సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. తమ ప్రయాణ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సెలవుల సమయంలో స్వగ్రామాలకు వెళ్లేందుకు, తిరిగి పాఠశాలలకు చేరుకునేందుకు అనువుగా బస్సు సౌకర్యాలు కల్పించాలని కోరారు. విద్యార్థినుల విజ్ఞప్తిని పరిశీలించి ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు.

సీఎం ప్రజావాణి, జిల్లా ప్రజావాణి, మండల ప్రజావాణి కార్యక్రమాల ద్వారా ప్రజల నుంచి అందిన ఫిర్యాదుల పరిష్కారంపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారంపై ఎంతో నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమాలకు వచ్చి అర్జీలు సమర్పిస్తున్నారని, వారి నమ్మకాన్ని నిలబెట్టేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

సీఎం ప్రజావాణి నుంచి మండల స్థాయి ప్రజావాణి వరకు అందిన ప్రతి ఫిర్యాదుకు ప్రాధాన్యతనిస్తూ, బాధితులకు సంతృప్తికరమైన పరిష్కారం అందించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా రెవెన్యూ అధికారి పాండు, కలెక్టరేట్ పరిపాలన అ ధికారి చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రణయ్ మృతిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

### విద్యార్థి, కుల సంఘాల నాయకుల డిమాండ్



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** షాద్‌నగర్‌లోని బీసీ హాస్టల్‌లో ఉంటూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి ప్రణయ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటనపై విద్యార్థి, కుల సంఘాల నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై విద్యార్థి, కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ప్రణయ్ మృతికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హాస్టల్‌లో ఉండాల్సిన విద్యార్థి అర్ధరాత్రి సమయంలో బయటకు వెళ్లి క్యాటరింగ్ పనులకు వెళ్లాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని నాయకులు ప్రశ్నించారు. విద్యార్థుల భద్రతను పర్యవేక్షించాల్సిన హాస్టల్ వార్డెన్, వాచ్‌మన్, ఇతర సిబ్బంది ఏం చేస్తున్నారని నిలదీశారు. విద్యార్థి హాస్టల్ నుంచి బయటకు వెళ్లిన విషయం సిబ్బందికి తెలియదా? తెలిస్తే ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు.

అదేవిధంగా ఫంక్షన్ హాల్ యాజమాన్యం, క్యాటరింగ్ కాంట్రాక్టర్లు మైనర్ విద్యార్థులతో పనులు చేయిస్తున్నారా? విద్యార్థి భద్రతకు సంబంధించి నిబంధనలు పాటించారా? అనే అంశాలపై కూడా పూర్తిస్థాయి విచారణ జరపాలని కోరారు. నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ మాదిగ, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పసుపుల ప్రశాంత్, ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్, ఆకాశ్ తదితరులు మాట్లాడుతూ పేద విద్యార్థులు ప్రభుత్వ హాస్టళ్లలో చదువుకుంటున్నారనే కారణంతో వారి భద్రత పట్ల నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదన్నారు. ప్రణయ్ కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ప్రణయ్ మృతికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి, హాస్టల్ వార్డెన్, సిబ్బంది, ఫంక్షన్ హాల్ యాజమాన్యం, క్యాటరింగ్ కాంట్రాక్టర్ల పాత్రలను పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విచారణ లేకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే విద్యార్థి, కుల సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు..

## ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ల జారీలో అక్రమాలు!

### అనర్హులకు వందల సంఖ్యలో ధ్రువీకరణ పత్రాలు?

### అర్హులైన పేద అగ్రవర్ణ విద్యార్థులకు అన్యాయం జరుగుతోంది

### బీసీ ఉద్యమ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పాన్నం బిక్షపతి గౌడ్




**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** ఈడబ్ల్యూఎస్ (ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల) ధ్రువీకరణ పత్రాల జారీలో అక్రమాలు జరిగాయని బీసీ ఉద్యమ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం బిక్షపతి గౌడ్ ఆరోపించారు. చిట్యాల, టేకుమట్ల మండలాల్లో పెద్ద ఎత్తున అనర్హులకు సర్టిఫికెట్లు మంజూరు చేసినట్లు పేర్కొంటూ సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వందల ఎకరాల భూములు, పట్టణాల్లో విలువైన ఇళ్లు, స్థిరాస్తులు కలిగిన సంపన్న కుటుంబాలకు చెందిన వారికి సైతం ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు జారీ చేసినట్లు ఆరోపించారు.దీనివల్ల నిజమైన పేద అగ్రవర్ణ విద్యార్థులు విద్య, ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనర్హులు ఈడబ్ల్యూఎస్ కోటాలో ప్రయోజనాలు పొందడం వల్ల అర్హులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు.

ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ల జారీపై జిల్లా స్థాయిలో ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని, అర్హతలు లేకున్నా ధ్రువీకరణ పత్రాలు పొందిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ప్రభుత్వ ఉద్యోగాలు పొందినట్లు తేలితే సంబంధిత ఉద్యోగులపై చర్యలు తీసుకుని, నిబంధనల ప్రకారం ఉద్యోగాల నుంచి తొలగించాలని కోరారు..

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

### పథకాల అమలుకు అర్హతే ప్రామాణికం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షిత బ్యూరో, మంచిర్యాల :** ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో నూతనంగా మంజూరైన చేయూత ఆసరా పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, హాజీపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మార్కెట్ కమిటీ చైర్మన్ బానేష్ లతో కలిసి హాజరై లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా, అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా గుర్తించి ప్రయోజనాలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, దివ్యాంగులు, డయాలసిస్ రోగులు, ఫైలేరియా, తలసేమియా, సికిల్ సెల్, హీమోఫీలియా వ్యాధిగ్రస్తులు తదితర అర్హులైన వర్గాలకు సంతృప్త స్థాయి ప్రాతిపదికన కొత్తగా ఆసరా పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 10 వేల మందికి పైగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని, మంజూరైన పెన్షన్లకు సంబంధించిన ఆర్థిక ప్రయోజనాలు డిసెంబర్ నుండి లబ్ధిదారులకు అందే అవకాశం ఉందని తెలిపారు.

పెన్షన్లకు సంబంధించి కొన్ని దరఖాస్తులను పరిశీలన నిమిత్తం పెండింగ్‌లో ఉంచడం జరిగిందని, దివ్యాంగుల పెన్షన్లకు సంబంధించి సదరం సర్టిఫికెట్ సమర్పించిన అనంతరం అర్హతను పరిశీలించి పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. వైద్య మండలి మార్గదర్శకాల ప్రకారం 40 శాతం, అంతకంటే ఎక్కువ దివ్యాంగత్వం ఉన్నవారికి మాత్రమే సదరం ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తారని తెలిపారు. ప్రభుత్వం అందించే పెన్షన్‌తో పాటు విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు, రైల్వే ప్రయాణ రాయితీలు తదితర ప్రయోజనాలు కూడా దివ్యాంగులకు వర్తిస్తాయని తెలిపారు. ఈ నేపథ్యంలో అర్హత లేని వారు తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించడం, దివ్యాంగత్వ శాతాన్ని మార్చేందుకు ప్రయత్నించడం చేయరాదని, గతంలో దివ్యాంగుల కోటాలో ఉద్యోగాలు పొందిన వారి ధ్రువపత్రాలను తిరిగి వైద్య పరీక్షల ద్వారా పరిశీలించగా, కొంతమందికి నిర్దేశిత దివ్యాంగత్వ శాతం లేదని గుర్తించడం జరిగిందని, తప్పుడు ధ్రువపత్రాల జారీకి బాధ్యులైన వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అర్హతే ప్రధాన ప్రామాణికమని, అర్హులైన వారికి తప్పనిసరిగా ప్రయోజనాలు అందేలా చూడాలని, అనర్హులకు ఎట్టి పరిస్థితులలోనూ పథకాలు మంజూరు చేయరాదని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ తదితర పథకాల అమలులో కూడా ప్రభుత్వం నిర్దేశించిన అర్హత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, అర్హత ప్రమాణాలకు విరుద్ధంగా ఉన్నవారు సంబంధిత పథకాలకు అనర్హులవుతారని వివరించారు. అర్హత ఉన్నప్పటికీ ఏ కారణం చేతనైనా పెన్షన్, ఇతర సంక్షేమ పథకాలు అందని వారు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అక్టోబర్ 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకున్న వారిలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హత సాధించేందుకు వయస్సు తదితర వివరాలలో తప్పుడు సమాచారం ఇవ్వడం వల్ల భవిష్యత్తులో ప్రభుత్వ ప్రయోజనాలు కోల్పోవడమే కాకుండా, సంబంధిత వ్యక్తులు, ధ్రువీకరించిన అధికారులు ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని తెలిపారు. ప్రజలకు సామాజిక భద్రత కల్పించే లక్ష్యంతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభిస్తోందని, ఈ నెల 19వ తేదీ నుండి అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులో నమోదైన 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తులకు ఈ పథకం ద్వారా 5 లక్షల రూపాయల బీమా రక్షణ కల్పించడం జరుగుతుందని, లబ్ధిదారులు తమ నామినీల వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రజలకు సంక్షేమ పథకాల అమలులో ఎదురయ్యే సమస్యలను ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మహిళల భద్రతకు షీ టీం నిరంతర కృషి: ఇన్స్పెక్టర్ సువర్ణ

### తల్లిదండ్రులు, గురువుల పట్ల విధేయత కలిగి ఉండాలి

### షీ టీమ్ ఎస్ఐ రావెళ్ళ రామారావు




**వరంగల్, అక్షిత బ్యూరో:** మహిళల భద్రత కోసం షీ టీం నిరంతరం సేవలందిస్తుందని వరంగల్ షీ టీం ఇన్స్పెక్టర్ సువర్ణ అన్నారు. దేశాయిపేట లోని సంఘమిత్ర పాఠశాలలో ఏర్పాటుచేసిన షీ టీం అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇన్స్పెక్టర్ సువర్ణ మాట్లాడుతూ బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు ఆడవాళ్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని మొక్కగా ఉన్నప్పుడే తుంచి వేయాలని కాలయాపన చేయడం వలన అనర్థాలకు దారి తీసి నష్టాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. షీ టీం, భరోసా, ఏ హెచ్ టి యు, సైబర్ క్రైమ్, వంటి అనేక విభాగాలు ప్రజల ముఖ్యంగా మహిళల రక్షణ కోసం అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, 1930, సైబర్ క్రైమ్ 112 భరోసా అలాగే షీ టీం నెంబర్లకు కాల్ చేసి రక్షణ పొందవచ్చునని అన్నారు.

వరంగల్ షీ టీం ఎస్సై రావెళ్ళ రామారావు మాట్లాడుతూ తల్లితండ్రులను గౌరవించడంతోపాటు గురువులను గౌరవంగా చూడాలని అలాగే గురించి తప్పకుండా తెలుసుకోవాలని బంధువులైన మన పట్ల చేసే విధానాన్ని బట్టి మనం వ్యవహరించాలని చెడుగా ప్రవర్తించే వారిపట్ల దూరంగా ఉండాలని నష్టం కలిగించే సంఘటనలు జరిగినప్పుడు తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలిపాలని తద్వారా పోలీస్ శాఖ ద్వారా నిర్వహించే షీ టీం భరోసా ఏ హెచ్ టి యు వంటి విభాగాలతో పూర్తి రక్షణ పొందేందుకు అవకాశం ఉంటుందని ఆటపాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఏ హెచ్ టి యు ఎస్సై సుధాకర్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా సమాజానికి కలంకంగా మారిందనీ మానవ అవయవాల దోపిడీతో కోట్ల డబ్బులు గడుస్తూ మనుషులను వస్తువులుగా చూస్తున్నారని మానవ అక్రమ రవాణా తో లైంగిక దోపిడీ, అవయవాలు దోపిడీ బిచ్చగాళ్ళుగా మార్చడం వంటివి చేస్తున్నారని ఇటువంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఇటువంటి సంఘటనలు ఎదురైతే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించి నష్టాలను నివారించుకోవచ్చునని అన్నారు.

కార్యక్రమంలో భరోసా విభాగం సిబ్బంది పాఠశాల సిబ్బంది మహేందర్ గౌడ్, వెంకటేశ్వర రెడ్డి, సోషల్ యాక్టివిటీ డాక్టర్ పాలడుగుల సురేందర్, పాఠశాల సిబ్బంది, షీ టీం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, భరోసా సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ఉత్సవాల్లో మంత్రి పొన్నం ప్రత్యేక పూజలు



**భీమదేవరపల్లి, అక్షిత ప్రతినిధి;** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని సాయి నగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయాన్ని బీసీ సంక్షేమం, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం ప్రారంభించారు. బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సాయి నగర్ గ్రామస్తులు పోచమ్మ ఆలయ నిర్మాణం, బొడ్రాయి ప్రతిష్టాపనతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మేకల వెంకన్న, ఉప సర్పంచ్ రాజు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కూన దేవరాజు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిలుకూరులో చేయూత పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ



**చిలుకూరు,నవంబర్16 (అక్షిత న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత సంక్షేమ పథకంలో భాగంగా చిలుకూరు గ్రామంలో నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులకు మంజూరైన పెన్షన్ పత్రాలను ఈ కార్యక్రమంలో అందజేశారు.ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు హాజరై పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీలో పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ కొల్లు పుల్లమ్మ, ఉపసర్పంచ్ బెల్లంకొండ నాగయ్య, గ్రామశాఖ అధ్యక్షులు షేక్.సోండ్ కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యడవల్లి పుల్లారావుతో పాటు వార్డు సభ్యులు, గ్రామంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.నూతనంగా పెన్షన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు సూచించారు.

## తెలంగాణ రక్షణ సేన

### ఖమ్మం పార్లమెంట్ ఇంచార్జిగా నల్లమోతు అనిత చౌదరి నియామకం




**ఖమ్మం/అక్షిత బ్యూరో :** తెలంగాణ రక్షణ సేన ఖమ్మం పార్లమెంట్ ఇంచార్జ్ గా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అప్పల నరసింహపురం కి చెందిన నల్లమోతు అనిత చౌదరిని నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకులు కల్వకుంట్ల కవిత నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. అనిత చౌదరి గత 16 సంవత్సరాలుగా కల్వకుంట కవితతో కలిసి అనేక ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తున్నారు. ముఖ్యంగా మహిళా సాధికారత మహిళా జాగృతి రాజకీయాల్లో మహిళల ప్రాధాన్యత పై రాష్ట్రస్థాయిలో అనేక ఉద్యమాలు చేశారు. తను చేసిన సేవలకు ఉద్యమాలకు గుర్తింపుగా ఈ పదవి దక్కిందని అనిత చౌదరి తెలిపారు.ఖమ్మం జిల్లా ప్రజలకు మరిన్ని సేవలు చేసే అవకాశం కల్పించిన కల్వకుంట కవితకి ధన్యవాదాలు తెలియజేసినారు.

## ఇంటర్నేషనల్ బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డుకు ఎంపికైన కరివిరాల వాసి గార్లపాటి మహేష్ రెడ్డి



నడిగూడెం, అక్షిత న్యూస్: సమాజ సేవా కార్యక్రమాల్లో విశేష కృషి చేస్తున్న వారిని గుర్తించి ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కరివిరాల గ్రామానికి చెందిన గార్లపాటి మహేష్ రెడ్డికి ఇంటర్నేషనల్ బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ, చైర్మన్ వి.ఆర్. శ్రీనివాస్, నటుడు దొరై, హైకోర్టు జడ్జి రవికుమార్, యాంకర్ శిల్పిక తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎంపీ చామల కిరణ్ కుమార్ ను పరామర్శించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



కాజీపేట్, అక్షిత ప్రతినిధి : సల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం పాపిరాలగూడెం గ్రామంలో సోమవారం నిర్వ హించిన భువనగిరి పార్లమెం ట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నానమ్మ కీ.శే. చామల రంగనాయకమ్మ దశదిన కర్మ, సంస్మరణ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా రంగనాయకమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దివంగత రంగనాయకమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వేశారు మురుగునీరు ఆపటం మరిచారు

### దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న గ్రామస్థులు

### దోమల బెడదతో ప్రజల అవస్థలు



చిలుకూరు, నవంబర్ 16 (అక్షిత న్యూస్): మండల పరిధిలోని పోలేని గూడెం గ్రామంలో మురుగునీటి సమస్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. గ్రామానికి చెందిన బండ్ల నాగేశ్వరరావు, మండవ రామయ్య ఇళ్ల నుంచి వెలువడుతున్న మురుగునీరు గత పదేళ్లుగా రోడ్డు పక్కనే ప్రవహిస్తున్నట్లు స్థానికులు వాపోతున్నారు. బరాఖత్ గూడెం నుంచి మిర్యాలగూడెం వెళ్లే ప్రధాన రహదారి వెంబడి మురుగునీరు నిరంతరం ప్రవహిస్తుండటంతో పరిసర ప్రాంతాల్లో తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది. దోమలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రహదారిపై రాకపోకలు సాగించే ప్రయాణికులతో పాటు సమీప ఇళ్లలో నివసించే వారు కూడా మురుగునీటి కారణంగా అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత గ్రామపంచాయతీ, మండల అధికారులు స్పందించి మురుగునీటి పారుదలకు సరైన కాలువ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీలో చెరుకు గానుగ ప్రారంభం

### రైతుల శ్రేయస్సును కాంక్షిస్తూ సుదర్శన హోమం

### నష్టాలు వస్తున్నా రైతుల కోసమే కర్మాగారం నిర్వహణ: మాజీ ఎంపీ నామ

### లాభాపేక్ష లేకుండా మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ నిర్వహణ: మాజీ ఎంపీ నామ

### రైతుల సంక్షేమమే మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ ధ్యేయం: మాజీ ఎంపీ నామ





ఖమ్మం /అక్షిత బ్యూరో : ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామంలోని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కర్మాగారంలో 2026--27 చెరకు గానుగ సీజన్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఆ సంస్థ వ్యవస్థాపకులు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తన సతీమణి చిన్నమ్మతో కలిసి ఉదయం 9.54 గంటలకు చెరకు గడలను గానుగలో వేసి సీజన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కర్మాగారంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన గానుగ సీజన్ విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. అనంతరం కర్మాగారం జోన్ పరిధిలోని చెరకు రైతులు వివిధ రైతు సంఘాల నాయకులతో నామ మాట్లాడుతూ రైతులతో కర్మాగారానికి ఉన్న అనుబంధాన్ని చెరకు సాగులో వారు ఎదుర్కొంటున్న పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో చక్కెర పరిశ్రమ తీవ్ర గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నదని పేర్కొన్నారు. అనేక ఆర్థిక నిర్వహణపరమైన సవాళ్లు పరిశ్రమల మనుగడకు ఇబ్బందిగా మారుతున్నాయని వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులు కర్మాగారానికి సహకరించాలని కోరారు. రైతులు పరిశ్రమ పరస్పర సహకారంతో ముందుకు సాగినప్పుడే ఇరువర్గాలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. మధుకాన్ కర్మాగారం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఎదుర్కొన్న ఆర్థిక పరిస్థితులను ఈ సందర్భంగా రైతులకు వివరించారు. మొత్తం 26 సంవత్సరాల నిర్వహణలో కోజనరేషన్ విద్యుత్ ఉత్పత్తి విభాగంలో రెండేళ్లు, చక్కెర ఉత్పత్తి విభాగంలో మరో రెండేళ్లు మాత్రమే లాభాలు వచ్చాయని మిగిలిన 22 సంవత్సరాలు నష్టాలను ఎదుర్కొంటూనే కర్మాగారాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. అయినప్పటికీ రైతులకు అండగా నిలవాలనే సంకల్పంతో పరిశ్రమను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ అనేక చక్కెర కర్మాగారాలు నష్టాలను భరించలేక మూతపడిన విషయాన్ని గుర్తుచేశారు. చక్కెర పరిశ్రమల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్న తరుణంలో రైతులకు అందుబాటులో ఉండి వారికి తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో మధుకాన్‌ను కొనసాగిస్తున్నట్లు వివరించారు. తన తండ్రి స్వర్గీయ ముత్తయ్య కూడా రైతేనని తాను సైతం రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తినని నామ తెలియజేశారు. రైతుల కష్టాలు వారి జీవన పరిస్థితులు తనకు తెలుసని రైతుల కోసం ఏదో ఒకటి చేయాలనే తపనతోనే ఈ కర్మాగారాన్ని నిర్వహిస్తున్నానని చెప్పారు. కర్మాగారాన్ని నిర్వహించడం వెనుక ఎలాంటి లాభాపేక్ష లేదని, రైతులకు మేలు జరగాలనే ప్రధాన ఉద్దేశంతోనే ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. చెరకు రైతులకు కర్మాగారంతో ఉన్న అనుబంధం ఎంతో కీలకమని రైతుల సహకారం సిబ్బంది అంకితభావం పరిశ్రమ అభివృద్ధికి ఎంతో అవసరమన్నారు. ఈ గానుగ సీజన్‌లో అందరూ సమష్టిగా పనిచేసి విజయవంతం చేయాలన్నారు. గానుగ ప్రారంభోత్సవం తర్వాత నామ దంపతులు చెరకు రైతులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. ఈ సందర్భంగా నామ స్వయంగా రైతులకు అల్పాహారం వడ్డించి వారితో ఆత్మీయంగా ముచ్చటించారు. రైతులతో మమేకమై అల్పాహారం స్వీకరించిన నామ వారితో తనకున్న అనుబంధాన్ని చాటుకున్నారు. అనంతరం రైతులు కర్మాగార సిబ్బంది వారి కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు శ్రేయస్సును కాంక్షిస్తూ ప్రత్యేకంగా సుదర్శన హోమాన్ని నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య అత్యంత వైభవంగా జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పలువురు పాల్గొని పూజలు నిర్వహించారు. హోమం ముగిసిన అనంతరం పూజారులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నామ కుటుంబ సభ్యులు సంస్థ ఏవిపి కోటయ్య శ్రేయోభిలాషులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు రైతు సంఘాల ప్రతినిధులు చెరకు రైతులు కర్మాగార అధికారులు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### షాద్ నగర్ ప్రభుత్వ బీసీ హాస్టల్ విద్యార్థి ప్రణయ్ మృతికి

# అధికారుల నిర్లక్ష్యమే కారణం ఏఐఎస్ఎఫ్..!

### మృతుడి తల్లికి అవుట్ సోర్సింగ్ ఉద్యోగం కల్పించాలి..!

### అద్దె భవనాల్లో ఉన్న హాస్టళ్లకు తక్షణమే సొంత ప్రభుత్వ భవనాలు నిర్మించాలి..!

### బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తున్న క్యాటరింగ్ కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి..!

### ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్..!



షాద్ నగర్, అక్షిత ప్రతినిధి: షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ బీసీ హాస్టల్‌లో ఉంటూ ప్రథమ సంవత్సరం (ఫస్ట్ ఇయర్) చదువుతున్న ప్రణయ్ అనే విద్యార్థి, ఆదివారం రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో హాస్టల్ నుండి బయటకు క్యాటరింగ్ పనికి వెళ్లి తిరిగి రావడం మధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆకస్మికంగా మరణించడం అత్యంత బాధాకరమని అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు ఆకాష్ నాయక్ ఒక ప్రకటనలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడు ప్రణయ్ కుటుంబానికి ఏఐఎస్ఎఫ్ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆకాష్ నాయక్ మాట్లాడుతూ, ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లను బలోపేతం చేస్తున్నామని చెబుతుంటే, క్షేత్రస్థాయిలో షాద్ నగర్ నియోజకవర్గంలో ఒక్క హాస్టల్‌కు కూడా సొంత ప్రభుత్వ భవనం లేకపోవడం దారుణమన్నారు. అన్ని ప్రభుత్వ హాస్టళ్లు ప్రైవేట్ అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయని, కనీసం విద్యార్థులు సమయానికి హాస్టల్‌కు వస్తున్నారా? చదువుకుంటున్నారా? అని పర్యవేక్షించడానికి వాచ్‌మెన్ (సెక్యూరిటీ) కూడా లేని దుస్థితి నెలకొందని మండిపడ్డారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే నేడు ఒక నిండు ప్రాణం బలైందని, ఆ తల్లిదండ్రులకు తీరని కడుపుకోత మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడు ప్రణయ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి వారి తల్లికి తక్షణమే ప్రభుత్వ పరంగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగం కేటాయించాలి అని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే తక్షణమే స్పందించి షాద్ నగర్‌లో ప్రైవేట్ అద్దె భవనాల్లో నడుస్తున్న అన్ని ప్రభుత్వ హాస్టళ్లకు సొంత ప్రభుత్వ భవనాలు నిర్మించాలి. ప్రతి హాస్టల్‌కు తప్పనిసరిగా వాచ్‌మెన్ (సెక్యూరిటీ) నియమించాలి. విద్యార్థుల భద్రత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత హాస్టల్ వార్డెన్‌పై జిల్లా అధికారులు సమగ్ర విచారణ జరిపించి, తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. 18 సంవత్సరాలు నిండని మైనర్ విద్యార్థులను నిబంధనలకు విరుద్ధంగా ఫంక్షన్ హాళ్లు, క్యాటరింగ్ పనులకు తీసుకెళ్తున్న కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. చైల్డ్ లైన్ (1098) మరియు సంబంధిత అధికారులు ఈ దందాపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రభుత్వం మేల్కొని హాస్టళ్ల పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తోంది. లేనిపక్షంలో షాద్ నగర్ వ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆకాష్ నాయక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కరువు సహాయక చర్యలు చేపట్టకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం బాల నరసింహ**

**జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ ల డిమాండ్**




నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: రాష్ట్రంలో జిల్లాలో నెలకొన్న తీవ్ర కరువుతో కొట్టుమిట్టాడుతున్న రైతాంగానే ప్రజలను తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహాయక చర్యలు చేపట్టి ఆదుకోకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ డిమాండ్ చేశారు నేడు సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కరువు పీడిత ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ చలో కలెక్టరేట్ మహాధర్నాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జరిగిన ధర్నాలు వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జిల్లాలు తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొన్నాయని ముఖ్యంగా నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట నియోజకవర్గంలో అమ్రాబాద్ పదర అచ్చంపేట మండలాల్లో అతి తీవ్రమైన కరువు ఏర్పడ్డదని అడవి ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు కనీసం తాగడానికి కూడా తాగునీరు అందించలేని స్థితిలో ప్రభుత్వ యంత్రాంగం ఉందని వారు తీవ్ర స్థాయిలో ఆవేదన వ్యక్తం చేశారు ప్రతి 15 రోజులకు ఒకసారి మిషన్ భగీరథ నీళ్లు వదలడం ద్వారా తాగడానికి కూడా నీళ్లు లేక పురుగులు పడిన నీళ్లను తాగుతూ అనారోగ్యాలకు గురి అవుతున్న అడవి తల్లి బిడ్డలైన సంచులు ఆదివాసీలు తీవ్రమైన ఇబ్బందులకు అవుతున్నారని వారు తెలియజేశారు ప్రభుత్వం జిల్లాలో 13 జిల్లాలకు కరువు పీడిత ప్రాంతాలుగా గుర్తించిందని కానీ జిల్లాలో ఉన్న 20 మండలాల్లో కరువు తీవ్రంగా ఉందని జిల్లా మొత్తాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు కరువు ప్రాంతాల్లో పంట నష్టపోయిన వరి పంటకు 30 వేల రూపాయలు పత్తి మొక్కజొన్న పంటకు 50 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని బాల్ నరసింహ ఫయాజ్ డిమాండ్ చేశారు ప్రభుత్వమిచ్చే ప్రతి వ్యక్తికి 6 కేజీల ఉచిత బియ్యం 6 కి బదులు 10 కేజీలు చేయాలని రేషన్ దుకాణాల్లో 14 రకాల నిత్యవసర సరుకులను సరఫరా ఉచితంగా చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేస్తే ఒక సంవత్సరం వర్షాలు కురవనంత మాత్రాన కరువు కోరల్లో చిక్కుకునే దౌర్భాగ్య పరిస్థితి ఉండేది కాదన్నారు ఇప్పటికైనా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులన్ని పూర్తి చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇన్ని లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఒక్క సంవత్సరం వర్షాలు కురువకపోతే రాష్ట్రమంతా కూడా కరువు గుప్పిట్లో నలగడం అనేది ప్రభుత్వాలు చేపట్టిన జలయజ్ఞాలను ఏ మేరకు ప్రజలకు రైతులకు మేలు జరుగుతుందో అర్థమవుతుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపత్రం మీద కరువు సహాయక చర్యలు చేపట్టాలని తాగునీరు లేని అమ్రాబాద్ పదర మండలాల్లో తక్షణమే నీటి పంపిణీకి ఏర్పాట్లు చేయాలని ధర్నా డిమాండ్ చేస్తుందన్నారు ఈ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఎనిమిది మంది ఎంపీలు గెలిచిన కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి కరువు సహాయక నిధులు తీసుకురావడంలో తీవ్రమైన వైపే లో నుంచి అన్నారు రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా ఇప్పటికి ఒక్క రూపాయ కూడా సహాయ నిధులు తీసుకురాకపోవడం దారుణమన్నారు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం సమోచితంగా మాట్లాడుకొని తక్షణమే కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా 20 నుంచి 50 వేల కోట్ల రూపాయల మేరకు కరువు సహాయం కోసం ప్రత్యేకమైన నిధులు కేటాయించాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు రైతులు ఆత్మహత్యలు ఆకలి చావులు వలసలు లాంటి వైపరీత్యా చర్యలు జరగకముందే ప్రభుత్వాలు మత్తు నిదుర వదిలి మేలుకొని కరువు పీడిత ప్రాంతాల ప్రజలను ఆదుకోవడానికి చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ధర్నా అనంతరం కలెక్టర్ కార్యాలయం కి సమర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జి కె కేశవులు గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు టి నరసింహ ఆర్ ఇందిరా ఈర్ల చంద్రమౌళి రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సూర్య శంకర్ గౌడ్ బి శ్రీనివాసులు సిపిఐ జిల్లా సమితి సభ్యులు మారేడు శివశంకర్ కృష్ణాజి బండి లక్ష్మీపతి తుమ్మల శివుడు వి రవీందర్ ఎండి ఖాజా మొయినద్దీన్ టి మల్లయ్య టి కిరణ్ ఎండి ఉత్పద్దీన్ పి గోపాల్ జి కురుమయ్య పి పరశురాం బండి వెంకటమ్మ మర్యాద వెంకటయ్య పి స్వామి గోపి చారి కొత్త రామస్వామి రాధాకృష్ణ ఎండి యూసుఫ్ మాడుగుల నరసింహ పర్వతాలు చిన్నకొత్తపల్లి నరసింహ ఎండి కాజా ఈర్ల భూపేష్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు, పింఛన్లు, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలం అక్షిత న్యూస్: ఈరోజు చర్ల మండలంలో రాహుల్ విజ్ఞాన్ స్కూల్ పక్కన ఉన్న ఫంక్షన్ హాల్లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డులు, పింఛన్లు మరియు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు లిడాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు తన చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులు, పింఛన్లు మరియు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అలాగే ప్రజలందరూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రాయపర్తి మండలంలో 940 మందికి నూతన పింఛన్లు మంజూరు

**పేదల ముఖాల్లో ఆనందం నింపడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం**

**లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



రాయపర్తి అక్షిత ప్రతినిధి: అర్హులైన నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. రాయపర్తి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మండలానికి చెందిన 940 మంది అర్హులకు నూతన పింఛన్లు మంజూరు చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి మండల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు పుష్పగుచ్ఛాలతో ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన నిరుపేదలకు పింఛన్ల ద్వారా ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రాయపర్తి మండలంలో 940 మందికి నూతన పింఛన్లు మంజూరు కావడం సంతోషకరమని, ప్రతి నెలా అందే పింఛన్‌తో లబ్ధిదారులకు ఆర్థిక చేయూత లభిస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నూతన పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, వివిధ గ్రామాల నాయకులు, పింఛన్ల లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి మున్సిపాలిటీలో సొంత నిధులతో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు..

**ప్రజల విజ్ఞప్తికి స్పందించి. కాలనీలో వెలుగులు నింపిన "సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



కల్వకుర్తి అక్షిత ప్రతినిధి: ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు,స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తూ ప్రజాసేవలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముందుకు సాగుతున్నారు..ఈ క్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని కేశవ నగర్ కాలనీలో రాత్రివేళల్లో సరైన వెలుతురు లేక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కాలనీవాసుల ద్వారా తెలుసుకున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వారి విజ్ఞప్తి మేరకు కాలనీలో సొంత నిధులతో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయించారు.దీంతో రాత్రివేళల్లో కాలనీలో రాకపోకలు సాగించే ప్రజలకు మరింత సౌకర్యం కలగడంతో పాటు,మహిళలు,వృద్ధులు సహా కాలనీవాసులకు భద్రతాపరంగా కూడా ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది..ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం మన బాధ్యత..అభివృద్ధి అంటే కేవలం పెద్ద పెద్ద పనులు చేపట్టడం మాత్రమే కాదు.. ప్రజల నిత్యజీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యను గుర్తించి, వాటికి పరిష్కారం చూపించడం కూడా నిజమైన అభివృద్ధిలో భాగమే..కేశవ నగర్ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య గురించి తెలుసుకున్నాను..రాత్రివేళల్లో కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నాం..

ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టినప్పుడు ఎంతో సంతృప్తి కలుగుతుంది.. ప్రతి కాలనీ, ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందాలన్నదే నా ఆకాంక్ష. ప్రజల అవసరాలకు అనుగుణంగా,సాధ్యమైనంత వరకు నా సహకారం ఎల్లప్పుడూ కొనసాగిస్తాను" అని పేర్కొన్నారు..శ్రీకాలనీవాసుల హర్షం.. సుంకిరెడ్డి సేవలకు అభినందనలు కేశవ నగర్ కాలనీలో హైమాస్ట్ లైట్ల ఏర్పాటు పట్ల స్థానిక కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. "మా కాలనీలో రాత్రివేళల్లో సరైన వెలుతురు లేక చాలా రోజులుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.మా సమస్యను సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగానే సానుకూలంగా స్పందించి హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయించడం ఎంతో సంతోషంగా ఉంది వారికి మా కాలనీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలియజేస్తూ..

ప్రజల సమస్యను గుర్తించడం ఒక బాధ్యత.. దానికి పరిష్కారం చూపించడం నిజమైన ప్రజాసేవ అని ఈ సందర్భంగా కాలనీ వాసులు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో.. స్థానిక కౌన్సిలర్ రామకృష్ణ,బీజేవైఎం అధ్యక్షులు నరేష్ చారి,కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్,కాలనీ వాసులు మల్లేష్,శ్రీనివాస్,వర ప్రసాద్ రామకృష్ణ రాఘవాచారి, కె.రాములు, బి.రాములు సత్యనారాయణ,విశ్వనాథం, అనంత రాములు,చెన్నయ్య,నరసింహ, బాలు,రామ్మోహన్,లక్ష్మన్ గౌడ్, ఎన్.శ్రీనివాస్,రాంరెడ్డి శేఖర్,ప్రవీణ్ రెడ్డి దితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్లు**

**పి. అశోక్ కుమార్, ఎల్. విజయలక్ష్మి**



**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ లో బాలల దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా సంక్షేమాధికారి జి. మల్లేశ్వరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. అశోక్ కుమార్, ఎల్. విజయలక్ష్మి పాల్గొని సంతకాలు చేశారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పిల్లలకు నాణ్యమైన విద్య, ఆరోగ్యం, రక్షణతో పాటు సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బాలలపై జరిగే హింస, వివక్ష, బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వంటి సమస్యల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పిల్లలకు సురక్షితమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తూ వారి ప్రతిభను వెలికితీసేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, మహిళా , శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొని సంతకాలు చేశారు..

## వెన్నచర్లలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన**

**మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్**



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** పెద్దకొత్తపల్లి మండలం, వెన్నచర్ల గ్రామంలో కళ్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. గ్రామ జీపీఓ ఎస్. కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మండల మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి. సత్యం పాల్గొని లబ్ధిదారులైన తలారి మణెమ్మ, దేవరపాగ బాలకృష్ణమ్మ, ఖానాపురం జ్యోతి లకు మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కళ్యాణలక్ష్మి చెక్కులు మంజూరు చేయడంలో సహకరించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుకు మరియు మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ పథకాన్నీ తొలగించకుండా, ఆర్థిక భారం ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కొనసాగిస్తోందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు మంజూరవుతాయని, మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బై రాముడు, మర్రికల్ గ్రామ ఉప సర్పంచ్ బాలమ్మ తిరుపతయ్య, గ్రామ వార్డు సభ్యులు డి. దేవరాజ్, దేవుల్ తిరుమలాపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లె విష్ణు, ఇమామ్ గౌడ్, పుట్ట రాముడు, మారోజు నరేంద్రచారి, జొన్నలబోగూడ జానపేట రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు!

**పెండింగ్ ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి..**

**అధికారులకు అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు సూచన**

**ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సాధించిన చిన్నారికి అభినందనలు**



**నిర్మల్, నవంబర్ 16 అక్షిత ప్రతినిధి :** నిర్మల్ జిల్లాలో ప్రజావాణికి వచ్చే ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు అధికారులను సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట మాధవరావుతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.



ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని సూచించారు.

ప్రజావాణిలో భాగంగా విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి పలువురు తమ వినతులను అధికారులకు సమర్పించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా పిల్లల ప్రజావాణిని సైతం నిర్వహించి చిన్నారుల సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించారు.

**రెండు చేతులతో ఏకకాలంలో రాస్తూ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు**

ఐదేళ్ల చిన్న వయసులోనే రెండు చేతులతో ఏకకాలంలో రాస్తూ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన చిన్నారి నిద్యానను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట మాధవరావు అభినందించారు. నిర్మల్ గ్రామీణ మండలం వెంగ్వాపేట్ గ్రామానికి చెందిన నాళం శ్రవణ్ కుమార్, గౌతమి దంపతుల కుమార్తె నిద్యాన సాధించిన ప్రతిభను ప్రశంసించారు. చిన్నారిని భవిష్యత్తులో మరింత ప్రోత్సహించాలని కుటుంబ సభ్యులకు సూచిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## రోడ్డు ప్రమాదంలో పదవ తరగతి విద్యార్థి మృతి

**పులిగిల్లలో విషాదచాయలు**

**ఒక్కగానొక్క కొడుకు మరణం ఆ తల్లికి గర్భశోకమే**





**వలిగొండ /అక్షిత న్యూస్:** పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలనే లక్ష్యంతో ప్రత్యేక తరగతులకు (స్పెషల్ క్లాస్) వెళ్లిన ఓ విద్యార్థి, తిరిగి ఇంటికి వస్తూ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో జరిగిన ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.వలిగొండ మండలం పులిగిల్ల గ్రామానికి చెందిన నక్కల రత్నాకర్ రెడ్డి శోభ దంపతుల ఒక్కగానొక్క కుమారుడైననక్కల వర్షిత్ రెడ్డి (16) మండల కేంద్రంలోని గాయత్రి ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. పాఠశాలలో స్పెషల్ క్లాసులు ముగించుకుని తన బైక్ మీద స్వగ్రామమైన పులిగిల్లకు తిరిగి వెళ్తుండగా,సుంకిశాల దాటగానే ఉన్న మూలమలుపు వద్ద ఎదురుగా వేగంగా వచ్చిన ఓ కారు బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వర్షిత్ రెడ్డి మృత్యువాత పడ్డాడు. అప్పటివరకు తమ కళ్లముందే ఉత్సాహంగా తిరిగిన బిడ్డ విగతజీవిగా మారడంతో తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.ఈ ఘటనతో పులిగిల్ల గ్రామంలో మరియు పాఠశాలలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న వలిగొండ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**శోకసంద్రంలో వర్షిత్ రెడ్డి కుటుంబం**

ఉన్న ఒక్కగానొక్క కొడుకు ప్రమాదంలో మరణించడంతో ఆ తల్లి శోకం అంబరాన్ని అంటింది. ఇటీవలే వర్షిత్ రెడ్డి తండ్రికి సైతం గుండెకు సంబంధించిన ఆపరేషన్ కావడంతో ఇంటి వద్ద ఉంటున్నాడు. ఆపరేషన్ సంగతి మరవక ముందే ఈ ఘటన జరగడం కుటుంబాన్ని మొత్తం చిన్నాభిన్నం చేసినట్లు అయ్యింది. దీనితో భర్తకు గుండె ఆపరేషన్ కావడం కొడుకు మృత్యువాత పడటంతో ఆ తల్లిని ఓదార్చడం ఎవరివల్లా కాలేదు.

## డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థినులకు అవగాహన

**విద్యార్థి దశ నుంచే చట్టాలపై**

**అవగాహన అవసరం: ఎస్ఐ రాఘవేందర్..**

**డ్రగ్స్ వినియోగం, విక్రయం చట్టరీత్యా నేరం: న్యాయవాది జిలాని..**



**తాండూరు అక్షిత ప్రతినిధి:** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని, తాండూరు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ రోడ్డులోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో యాలాల ఎస్ఐ-2 రాఘవేందర్ మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంపొందించు కోవాలని, సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను తెలుసుకుని, వాటికి దూరంగా ఉండాలని, కోరారు. డ్రగ్స్ వినియోగం లేదా విక్రయాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియ జేయాలని, పిలుపునిచ్చారు.

ప్యానల్ న్యాయవాది జిలాని మాట్లాడుతూ.. డ్రగ్స్ సేవించడం, విక్రయించడం చట్టవిరుద్ధమని, ఇలాంటి చర్యలకు పాల్పడేవారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని, తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవ హరించాలని, సూచించారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే 1908 లేదా 112 హెల్ప్‌లైన్ నంబర్లకు ఫిర్యాదు చేయాలని, కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ కోఆర్డినేటర్ మొహమ్మద్ జహీర్, ప్రిన్సిపల్ స్వాతి, ఫాతిమా, ఉపా ధ్యాయులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.